www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 19, ఆగస్టు 2025
పేజీలు: 04



# ఎంఎల్ఏగా ప్రజాసేవ

## డాక్టర్‌గా సేవలందిస్తూ..

- విజయవంతంగా కొనసాగుతున్న మెగా సర్జికల్ క్యాంపు
- ప్రభుత్వ ఏరియా దావఖానలో 230 శాసన చికిత్సలు
- మూడో విడతలో ఒకే రోజు 30 మందికి సర్జికల్ ఆపరేషన్లు
- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ..



ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్/చారగొండ వెంకటేష్)-ఆగస్టు 18:

ఎమ్మెల్యేగా నిరంతరం ప్రజాసేవ చేస్తూ, మరో పక్క డాక్టర్ వృత్తికి న్యాయం చేస్తూ ముందుకు వెళ్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు నియోజకవర్గ ప్రజలు నీరాజనం పలుకుతున్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దావఖానలో ఉచితంగా మూడో విడత మెగా సర్జికల్ క్యాంపు విజయవంతంగా కొనసాగుతుంది. సోమవారం ఒక్కరోజే 30 మందికి ఆపరేషన్లు చేయడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. నేటికీ 230 మందికి శాసనసభలు చేయడం జరిగిందన్నారు. నల్లమల్ల ప్రాంత ప్రజలు ఇంకా ఎవరైనా పేరు నమోదు చేసుకొని వారు ఉంటే తక్షణమే నమోదు చేసుకుని ఈ యొక్క మిగతా 2లో..





# జన హృదయ నేతకు జన్మదిన వేడుకలు



- పేద విద్యార్థులను ఆదుకుంటా..
- పాలకుర్తి ప్రజల సంక్షేమమే నా లక్ష్యం
- పిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి


పాలకుర్తి, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి /ఓరుగంటి సైదులు)-ఆగస్టు 18:

టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు పాలకుర్తి నియోజకవర్గ కేంద్రం పాలకుర్తితో పాటు తొర్రూరు పెద్దవంగర కొడకండ్ల రాయపర్తి దేవరుప్పుల మండల కేంద్రంలో సోమవారం ఎంతో ఉత్సాహంగా, విశేషంగా నిర్వహించారు. ఆయా మండలాల్లోని మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిగతా 2లో..

# ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా



# పొంగిపొర్లుతున్న నదులు, వాగులు



- ఉమామహేశ్వరం కొండ పైన జాలువారే జలపాతాలు
- భారీ వరద నీరుతో బాణాల-అచ్చంపేటకు రాకపోకలు బంద్
- పొంగిపొడుతున్న డిండి ప్రాజెక్టు
- భారీ వర్షానికి కుల్పకూలిన మట్టి గోడలతో నిర్మించిన ఇల్లు

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 18:

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా గత మూడు నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ప్రధాన నదులు, వాగులు, వంకలు జలమయం కావడం జరిగింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా వరద నీటితో పంట పొలాలు నీటిమట్టం అయ్యాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. జడ్చర్ల దగ్గర గంగాపురం సమీపంలో ఉన్న ప్రధాన చెరువు పొంగిపొర్లుతూ ఉండడం పట్ల గ్రామస్తులు కొబ్బరికాయలు మిగతా 2లో..








# జనహృదయ నేతకు ఘనంగా జన్మదిన వేడుకలు

(మొదటిపేజీ తరువాయి..)

కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేద ప్రజలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల మండల అధ్యక్షులు మాట్లాడారు. ఝాన్సీ రాజేందర్ రెడ్డి నిజమైన ప్రజా నాయకురాలు. పేదల పక్షపాతి, వెనుకబడిన వర్గాల ఆత్మీయురాలు. ఆమె మార్గదర్శకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతోందని, కష్టాల్లో ఉన్న వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. ఝాన్సీ రెడ్డి తన రాజకీయ జీవితంలో మహిళా సాధికారత, విద్య, ఆరోగ్య రంగాలలో ప్రత్యేక దృష్టి పెట్టారని ఆయన గుర్తుచేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ, ఎప్పటికప్పుడు సమాజంలో మార్పు తేవాలన్న సంకల్పంతో పనిచేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయకులు యూత్ నాయకులు మహిళ నాయకురాలు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.










# ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పొంగిపోర్లుతున్న నదులు, వాగులు

(మొదటిపేజీ తరువాయి..)

కొట్టి మేకపోతులు బలిచ్చి చెరువులో పడేశారు. దాదాపు 20 సంవత్సరాల పైబడి మా చెరువు అలుగు వెళ్లలేదని గ్రామస్తులు వాపోయారు. అదేవిధంగా శ్రీశైలం ఉత్తరముక దూరంగా పిలవబడుతున్న ఉమామహేశ్వర పుణ్యక్షేత్రం దగ్గర ఎత్తైన కొండ కోనల నుండి జాలువారే జలపాతం అధికంగా రావడం పట్ల భక్తులు, ప్రయాణికులు అక్కడికి రావడానికి మొగ్గు చూపుతున్నారు. ఎత్తైన కొండ చేరియలు నుండి భారీగా వరద రావడం పట్ల ముందస్తుగా ఆలయ కమిటీ చైర్మన్ బీరం మాధవ రెడ్డి భక్తులు రావద్దని ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. ఈ కొండ మీది నుండి అధికంగా వరద రావడం పట్ల ఎక్కడినుండి ఏ ప్రమాదం పొంచి వస్తుందోనని ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. భారీ వరద నీరు ప్రవహించడం పట్ల ప్రధాన రోడ్డు మార్గం గుండా నీళ్లు అధికంగా ప్రవహించడం పట్ల అచ్చంపేట.. బాణాల గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. నల్గొండ జిల్లా దేవరకొండ మండల పరిధిలోని డిండి ప్రాజెక్టుపై నుండి వరద నీరు ప్రవహించడం పట్ల భక్తులు, ప్రయాణికులు అక్కడ వందలాదిగా వాహనాలను ఆపి సెల్ఫీలు దిగుతూ, ఆ ప్రాంతమంతా జనసంద్రంగా మారింది. డిండి ప్రాజెక్టు దృష్యాలను చూడడానికి రోజుకు వందలాదిగా వస్తున్నారు. ఈ వర్షం ఇలానే కొనసాగితే కొన్నిచోట్ల చెరువులు, కుంటలు తెగిపోయే ప్రమాదం ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. మరికొన్నిచోట్ల మట్టి గోడలు నేలమట్టం అయ్యాయి. వర్షం తాకిడికి విద్యుత్ అంతరాయం నెలకొంటుందని ప్రజలు ఆలోచిస్తున్నారు. వేసిన పంట పొలాలు పూర్తిగా జలమయం కావడం పట్ల పంటలన్నీ నాశనం అవుతాయని రైతన్నలు ఆవేదన చెందుతున్నారు.







# ఎమ్మెల్యేగా ప్రజా సేవ చేస్తూ.. డాక్టర్‌గా సేవలందిస్తూ..

(మొదటిపేజీ తరువాయి..)

మెగా సర్జికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. నిరంతరం పేద ప్రజల ఆయురారోగ్యాల పైనే దృష్టి పెడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణకు ప్రజలు బ్రహ్మరథం పలుకుతున్నారు. ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన ఎమ్మెల్యే వంశీకృష్ణకు ప్రజల కష్టసుఖాలు అన్ని తెలుసని, అందుకే నల్లమల్ల ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టి సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ ఏరియా దావఖానలో ఉచిత మెగా సర్జికల్ క్యాంపు పెట్టి అనుభవజ్ఞులైన వైద్యులతో ఆపరేషన్ చేసి ప్రజల ఆరోగ్యాలు కాపాడుతున్నారని నియోజకవర్గంలోని ప్రజలు ముక్తకంఠంతో అర్షధ్వనాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ సర్జికల్ క్యాంపులో పాల్గొన్నవారు సూపర్డెంట్ డాక్టర్ ప్రభు, వనపర్తి డిఎంహెచ్ఓ శ్రీనివాస్, డిసిహెచ్ రామకృష్ణ, శ్రీనివాసులు, స్టాఫ్ నర్సులు, థియేటర్ అసిస్టెంట్లు, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి: డిఎస్‌పి సత్తయ్య గౌడ్

సంగారెడ్డి, (ఫోకస్ న్యూస్)-ఆగస్టు 18:

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సంగారెడ్డి డిఎస్పి సత్తయ్య గౌడ్ అన్నారు సోమవారం పట్టణంలోని ఎన్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో శాంతి సమావేశాన్ని పట్టణ సీఐ వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాల నిర్వహకులు తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలన్నారు. భక్తులకు ఎలాంటి అంతరాయం కలగకుండా భక్తి గీతాలతో పూజలు జరుపుకోవాలని. మంటపాల వద్ద మద్యం జూదం వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా వినాయక నిమజ్జనం సందర్భంగా సమయపాలన పాటించి భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని డిజె సౌండ్ సిస్టం అనుమతి లేదన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రజలు ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

## కలెక్టర్ అద్విత్ కుమార్ సింగ్

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 18



మహబూబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, పట్టణంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన చికిత్స పొందుతున్న పేషెంట్లతో స్వయంగా మాట్లాడి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు, ప్రస్తుతం సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, విష జ్వరాలు, తదితర సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా వైద్య సేవలు అందించాలని, ప్రధాన ఆస్పత్రిలోని పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పేషెంట్లకు డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు, విభాగాల వారీగా షెడ్యూల్ ప్రకారం వైద్య సేవలు అందించాలని సూచించారు, ఆస్పత్రిలో అత్యవసర సేవలతో పాటు కావలసిన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, డిఐసిఈ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు, జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, సబ్ సెంటర్స్ వారిగా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని క్షేత్రస్థాయిలో విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీరాజ్, మున్సిపల్, అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు, అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, ఉన్నారు.



# పొంగిపొర్లుతున్న వాగు రాకపోకలు బంద్

ఫోకస్ న్యూస్ కౌడిపల్లి ఆగస్టు 18

కౌడిపల్లి మండలం జాజితాండ నుంచి రాజీపేటకు వెళ్లే వాగు రోడ్డుపై పొంగిపొర్లుతుంది. దీంతో అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా ముల్లకంచవేసి రాకపోకలు నిలిపివేశారు. ఆదివారం రాత్రి మండలంలో భారీగా వర్షం కురవడంతో చెరువులు కుంటలు పొంగిపొర్లుతున్నాయి. ప్రజలకు ఇబ్బందులు కలవకముందే ముందస్తుగా అధికారులు ముల్లకంచవేసి రాకపోకలు నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో అమరేశ్వర్, ఎమ్మార్వో కృష్ణ, వెంకటేశం గౌడ్, ప్రవీణ్, కార్యదర్శి ఉన్నారు.

# బొమ్మకల్లు గ్రామంలో పొడిశెట్టి చిన్న సోమయ్య మృతి

## -పరామర్శకు హాజరైన కాంగ్రెస్ నాయకులు

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 18

మండలంలోని బొమ్మకల్లు గ్రామానికి చెందిన పొడిశెట్టి చిన్న సోమయ్య (85) సోమవారం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే తొర్రూరు పీఏసీఎస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జాటోతు నెహ్రూ నాయక్ ఇంటికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. సోమయ్య మరణం కుటుంబానికి తీరని లోటు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరుకుంటున్నాం" అని భరోసా కల్పించారు. పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సైదులు, స్థానికులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# గంగమ్మకు పూజలు

ఫోకస్ న్యూస్ కౌడిపల్లి ఆగస్టు 18:



ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కౌడిపల్లి మండలం రాజీపేట గ్రామ పెద్ద చెరువు పొంగిపొర్లుతుంది. మండలంలోని అతి పెద్ద చెరువుగా ఉన్న రాజిపేట పెద్ద చెరువు అలుగులు పాలడంతో గ్రామస్తులు ఆనంద వ్యక్తం చేశారు. అనంతరం గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. గంగమ్మకు ఓడిబియ్యం సమర్పించి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాధవిశివ, పిఎసిఎస్ డైరెక్టర్ మల్లేష్ యాదవ్,యాద గౌడ్, గ్రామస్తులు ఉన్నారు.

# పులిమామిడి రాజును పరామర్శించిన తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండప్రకాష్ ముదిరాజ్

సంగారెడ్డి జిల్లా (ఫోకస్ న్యూస్) ఆగస్ట్ 18





సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి పులిమామిడి రాజును సోమవారం సదాశివపేట పట్టణంలోని పులిమామిడి రాజు నివాసంలో రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ పులిమామిడి రాజును పరామర్శించారు. ఇటీవల పులిమామిడి రాజు యొక్క మాతృమూర్తి పులిమామిడి బాగమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. మాతృవియోగంతో ఉన్న పులిమామిడి రాజును, ఆయన కుటుంబ సభ్యులను శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ పరామర్శించి, తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం బండా ప్రకాష్ పులిమామిడి బాగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పులిమామిడి రాజకు గుండె ధైర్యం చెప్పారు.ఇట్టికార్యక్రమంలో డిప్యూటీ ఎంఆర్ఓ బాల్ రాజ్, ఆర్. ఐ గంగాధర్, మామిళ్ల రాజేందర్, పట్నం మాణిక్యం, ముదిరాజ్ సంఘం నాయకులు మన్నాన్ పల్లి నారాయణ, మాజీ సర్పంచ్ గాడిఖానా విజయ్, సతీష్ ముదిరాజ్,మందుల వరలక్ష్మి, చాపల హన్మంతు, కంది మల్లేష్, మునిపల్లి రమేష్, మాజీ కౌన్సిలర్ సాతాని శ్రీశైలం,బి.ఆర్.యస్ నాయకులు పిల్లిగుండ్ల వీరేశం, ముబీన్, పి. ఎం. ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, తాలెల్మ రాము, మాలె శ్రీనివాస్, బగిలివిష్ణు, నర్సింలు గోల్డ్ స్మిత్, సోమశంకర్, అఖిల్ మొదలగు వారు పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దు కోసం సెప్టెంబర్ 1న మహాధర్నా

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఆగస్టు 18




ఉపాధ్యాయులు, ఉద్యోగుల ఆవేదనకు కారణమైన సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) రద్దు కోసం పోరాటం మరింత ఉధృతమవుతోంది. ఈ క్రమంలో పిఆర్టీయూటీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాబోయే సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహాధర్నాను నిర్వహించనున్నట్లు పిఆర్టీయూటీఎస్ మండల అధ్యక్షుడు గంగిశెట్టి రమేష్ అన్నారు. ఈ మహాధర్నాకు పెద్ద ఎత్తున ఉపాధ్యాయ ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాధర్నా వాల్ పోస్టర్లను ఎంఈఓ బుధారపు శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగిశెట్టి రమేష్ మాట్లాడుతూ.. సీపీఎస్ అనే విధానం ఉద్యోగులు, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిందని, పెన్షన్ భరోసా కోల్పోయిన స్థితిలో వారు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 2004 తర్వాత ఉద్యోగంలో చేరినవారి భవిష్యత్తు సీపీఎస్ కారణంగా అనిశ్చితిలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎన్నో సార్లు తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎటువంటి స్థిరమైన పరిష్కారం చూపించలేదు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో సీపీఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చింది. ఆ హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రద్దు జరిగేంత వరకు పిఆర్టీయూటీఎస్ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ మహాధర్నా కేవలం ఉపాధ్యాయుల సమస్యే కాక, భవిష్యత్ తరాలకు న్యాయం జరిగే విధంగా తీసుకునే చారిత్రాత్మక పోరాటమని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, నాయకులు బాలరాజు, విద్యాసాగర్, నరసింహారావు, సింహాద్రి, జాటోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి జిల్లా గీత అధ్యక్షులు కనిగిరి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి

సంగారెడ్డి జిల్లా (ఫోకస్ న్యూస్) ఆగస్టు 18

సదాశివపేటలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మెదక్ పార్లమెంట్ కన్వీనర్ కోవిరి సంగమేశ్వర్ విచ్చేసి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పీటన్ని గడగడలాడించిన తొలి తెలుగు తేజం గోల్కొండ కోటపై మొగలాయుల పెత్తనాన్ని తిరస్కరించిన ధీరుడు సమ సమాజ స్థాపనకు కృషిచేసిన మహానుభావుడు సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణలో ఉద్యమం యువకులు పనిచేసే తెలంగాణకు సాధించడం జరిగింది. తెలంగాణ విభేరంలో కేసీఆర్ ఏనాడు పాపన్న గురించి మాట్లాడలేదు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎక్స్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ శ్రీశైలం యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పోల వెంకటేశం, సారా కృష్ణ, అంబదాస్, విజయ్ కుమార్, నరేందర్ గౌడ్, శ్రీనివాస్, వి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు



# లోపలి కోట హనుమాన్ మందిరంలో నవగ్రహ పున:ప్రతిష్ట

సంగారెడ్డి జిల్లా (ఫోకస్ న్యూస్) ఆగస్ట్ 18

సదాశివపేట పట్టణంలోని ఉదయం 8 గంటల నుండి విగ్రహం ఊరేగింపు 10 గంటల నుండి విఘ్నేశ్వర పూజ, పుణ్యవచనము, మాతృక పూజ, నాంది సమారాధన, అంకురార్పణము అరణ్య మదనము, సర్వతోభద్ర మండల, నవగ్రహ యోగిని క్షేత్రపాల ప్రసాద వాస్తవ మండల ప్రధాన దేవస్థానం, హోమము సాయంత్రం ఐదు గంటల నుండి కవుతక బంధనము, జలాధివాణం వాసము తదుపరి మంగళహారతి తీర్థప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నాగారం శ్రీనివాస్ , పద్మశాలి కులదైవ అధ్యక్షుడు మునిపల్లి రామకృష్ణ, తాజా మాజీ కౌన్సిలర్ పట్లూరి నాగరాజు గౌడ్, పట్టణ పద్మశాలి కుల బాంధవులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఆగస్టు 18

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సురేష్ మాట్లాడుతూ.. "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి. నిజాం పాలకుల అణచివేతకు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం అమరమైనదని, మొఘలాయిలను ఎదుర్కొని 33 రాజ్యాలను స్థాపించిన మొట్టమొదటి తెలంగాణ రాజుగా చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. బడుగుల ఆకాంక్షలకు ఆయన ఆశయాలు దారిదీపమన్నారు

పాపన్న గౌడ్ ఆశయాలకు అనుగుణంగా సమాజంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, బహుజన సమాజ హక్కుల సాధన కోసం ఆయన చూపిన మార్గం నేటికీ ఆదర్శప్రాయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా పాపన్న జయంతి వేడుకలను నిర్వహించడం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో మండల నాయకులు రంగు మురళి, పోడిశెట్టి సైదులు, ఒరుగంటి సతీష్, బానోత్ గోపాల్, ముత్యాల పూర్ణచందర్, బానోత్ సీతారాం, అనపురం శ్రీనివాస్, ముత్తినేని శ్రీనివాస్, దుంపల శ్యాం, సంకెపల్లి రవీందర్ రెడ్డి, బీసు హరికృష్ణ, ఆవుల మహేష్, గద్దల ఉప్పలయ్య, వెంకన్న, నరేష్, అంజయ్య, సంపత్, యాకయ్య, మల్లయ్య, వినోద్, రాంచరణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధికి తోడ్పడేలా విద్యార్థులు తీర్చిదిద్దుకోవాలి

- నాగార్జున మల్లాది

ఘట్కేసర్ ఫోకస్ న్యూస్ ఆగస్టు 18






దేశాభివృద్ధికి తోడ్పడేలా విద్యార్థులు తమను తాము తీర్చిదిద్దుకోవాలని మహేంద్ర టెక్ వైస్ ప్రెసిడెంట్ నాగార్జున మల్లాది పేర్కొన్నారు.

విజ్ఞాన భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ( బీవీఐటి) అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఓరియెంటేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన విద్యార్థులు కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, ప్రముఖ అతిథులు ఉత్సాహభరిత స్వాగతం పలికారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన మహీంద్రా టెక్ వైస్ ప్రెసిడెంట్ నాగార్జున్ మల్లాది మాట్లాడుతూ.. యువతరం తమ నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలని , సాంకేతికత, సాఫ్ట్‌వేర్, పరిశ్రమలలో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకోవడమే కాకుండా తల్లిదండ్రులకు, సమాజానికి ఋణపడి ఉన్నామన్న భావనతో దేశ అభివృద్ధికి తమ వంతు తోడ్పాటు అందించాలని సూచించారు.

విశిష్ట అతిథి డాక్టర్ జయంత్ కులకర్ణి మాట్లాడుతూ .."సాంకేతిక జ్ఞానంతో పాటు భాషా నైపుణ్యాలు కూడా విద్యార్థులకు తప్పనిసరని, కళాశాలలో అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించి, పూర్తి స్థాయి ప్రొఫెషనల్స్‌గా తీర్చిదిద్దుకోవాలన్నారు.

కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ ఎన్. గౌతం రావు, సెక్రటరీ డాక్టర్ జీ. మనోహర్ రెడ్డి, యాజమాన్య సభ్యులు డాక్టర్ కేవీ శర్మ, ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎస్ శ్రీనివాస్, ప్రొఫెసర్ పి.కళ్యాణి, ఇతర డైరెక్టర్లు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

# నేడు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

- మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ ఆగస్టు 18:



నేడు అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రవీందర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... ఈ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా నాగర్కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి హాజరవుతున్నారన్నారు. కావున ఈ సమావేశం రెండు గంటలకు ఉంటుందన్నారు. మండలంలోని ముఖ్య కార్యకర్తలు, నాయకులు ప్రతి ఒక్కరు తప్పకుండా హాజరు కావాలని పార్టీ నేతలను కోరారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పేర్ముల చెన్నకేశవులు, పార్టీ నాయకులు ఎర్ర నాసర్ లు పాల్గొన్నారు.